

## సిఐటియూ ఆధ్వర్యంలో బివో కాపీలు దగ్ధం

**మేడ్చల్, మే 13, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్లకు కొత్తగా ప్రకటించిన రూల్స్‌ను వ్యతిరేకిస్తు సిఐటియూ ఆధ్వర్యంలో బివో కాపీలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మేడ్చల్ మండల కార్యదర్శి ఎం నరేష్ మాట్లాడుతూ లేబర్ కోడ్ల వల్ల కార్మికులకు కనేక రకాల నష్టాలు జరుగుతున్నాయన్నాడు. సౌకర్యాలు లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు అని విమర్శించారు. కాంట్రాక్టు వ్యవస్థను పెంచి పోషించడం కోసం ఈ లివర్ కోడ్లను తీసుకురావడం అనేది జరిగిందని అన్నారు, పర్మనెంట్ వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని ఉద్దేశంతోనే లేబర్ కోడ్ లో ఈ రూల్స్ ను మార్పు చేయడం జరిగిందని తెలిపాడు. కాంట్రాక్ట్ కార్మికులతోనే 12 గంటల పనిని చేయించడం కోసం అనేక రకాల ప్రయత్నాలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని దుయ్యబట్టాడు. లేబర్ కోట్స్ రద్దు చేసే వరకు పోరాటం ఆపమని దేశవ్యాప్తంగా ఉధృతమైన పోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీ విదేశీ కరెన్సీ పట్టివేత

**రంగారెడ్డిఅర్బన్,మే13,ప్రభాతవార్త:** శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు నిర్వహించిన తనిఖీల్లో భారీ మొత్తంలో విదేశీ కరెన్సీ పట్టుబడింది. దుబాయ్‌కు వెళ్లేందుకు వచ్చిన ఓ ప్రయాణికుడి వద్ద నుంచి రూ.28.03 లక్షల విలువైన యూఎస్ డాలర్లను స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. బుధవారం హైదరాబాద్ నుంచి దుబాయ్‌కు ఇండిగో విమానం (6ఈ 1465) ద్వారా ప్రయాణించేందుకు వచ్చిన ఓ వ్యక్తిపై అనుమానం రావడంతో అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అతని బ్యాగును పరిశీలించగా అందులో 30 వేల యూఎస్ డాలర్లు ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న విదేశీ కరెన్సీ విలువ భారత కరెన్సీలో సుమారు రూ.28.03 లక్షలు ఉంటుందని అధికారులు వెల్లడించారు. అక్రమ విదేశీ మారక ద్రవ్య రవాణాను అడ్డుకున్నామని హైదరాబాద్ కస్టమ్స్ అధికారులు తెలిపారు. ఈ ఘటనపై ప్రయాణికుడిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసిన కస్టమ్స్ అధికారులు, విదేశీ కరెన్సీ ఎక్కడి నుంచి తీసుకువచ్చారు, ఏ ఉద్దేశంతో తరలిస్తున్నారనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# హామీలన్నీ ఆరునెలల్లో అమలు చేస్తాం

- నిరుద్యోగ నిర్మూలనకు కృషి
- నియోజకవర్గంలో 600 కోట్లతో రోడ్లు,10 లక్షలతో సిసి రోడ్లు
- అర్హులైన వారికే ఇందిరమ్మఇల్లు
- స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్



మందిర నిర్మాణానికి భూమిపూజ

**మర్పల్లి, మే 13, ప్రభాతవార్త :** అభివృద్ధి, సంక్షేమం ,ప్రభుత్వానికి రెండు కండ్ల వంటివని వాటి సాధనకే ప్రభుత్వం కృషి చేస్తుందని వికారాబాద్ శాసనసభ్యులు, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారంనాడు మండలంలోని కోట మర్పల్లిలో నిర్మించే మల్లికార్జునస్వామి మందిర నిర్మాణానికి భూమి పూజ చేశారు. మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించారు. అనంతరం 47మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మర్పల్లి మండంలోని ఘనాపూర్ గ్రామంలో ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటు చేసి మర్పల్లి బంట్వారం మొమిన్‌పేట్ యువతకుఉపాధి కల్పించి నిరుద్యోగనిర్మూలనకు కృషి చేస్తామని తెలిపారు. మిగిలిపోయిన హామీలను 6నెలల్లో అమలు చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందనిఅన్నారు. గత రెండున్నర సంవత్సరాలలో నియోజకవర్గంలో 600 కోట్లతో రోడ్ల మంజూరి ఇవ్వడం జరిగిందన్నారు. ప్రతి గ్రామానికి 5లక్షల నుండి కోటిరూపాయల వరకు సిసి రోడ్లకు నిధులు ఇవ్వడం జరిదిందని గ్రామాలు అభివృద్ధి చెందిన నాడు దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. మర్పల్లి గ్రామ పంచాయితీ నుండి మెయిన్‌రోడ్డు వరకు 10లక్షలతో సిసి రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అర్హులైన ప్రతి వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేస్తామన్నారు. కోటమర్పల్లి గ్రామంలో మల్లికార్జునస్వామి మందిరం నిర్మించాలని మంచి సంకల్పంతో కృష్ణారెడ్డిముందుకు రావడం సంతోషకరమని దైవచింతనతో ప్రశాంతత లభిస్తుందని వారు అన్నారు. మండల కేంద్రంలో ఇటీవల మృతి చెందిన జంగం చంద్రయ్యస్వామి కుటుంబాన్ని పరామర్శించారు.

తాసిల్దార్ పురుషోతం, ఎంపిడిఒ, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు రవెందర్, మండల పార్టీ అద్యక్షులుసురేష్‌యాదవ్, జిల్లా గ్రాందాలయ మాజి అద్యక్షులు కొండల్‌రెడ్డి, సీనియర్ యాయకులు శుభాష్‌యాదవ్, గ్రామ సర్పంచ్‌రామేశ్వర్, నాయకులు సలీమ్, దివాకర్, శేఖర్‌యాదవ్ ,రవీందర్‌రెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ పలు గ్రామాల సర్పంచ్‌లు నాయకులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

**క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**

**షాద్ నగర్, మే 13, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని తెలంగాణ రాష్ట్ర క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండలం చేగూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట, నవగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నేత కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక గౌడ్ దంపతులు తదితర గ్రామ పెద్దలు కాంగ్రెస్ కార్యకర్తలు మంత్రికి ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. అంతకు మందు షాద్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ క్యాంపు కార్యాలయానికి మంత్రి వచ్చారు. అక్కడ స్థానిక మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందేమోహన్ తదితర కాంగ్రెస్ నాయకులు మంత్రికి స్వాగతం పలికారు. ఆ తర్వాత ఎమ్మెల్యేతో కలిసి చేగుర్ గ్రామానికి వచ్చారు. దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఎమ్మెల్యే, ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మంచనపల్లి ప్రియాంక శివ శంకర్ గౌడ్ దంపతుల మంత్రి ఎమ్మెల్యే ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్ వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, గ్రామ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఉపసర్పంచ్ ఆవుల శివశంకర్, వార్డు సభ్యులు భాస్కర్ గౌడ్, సోలిపేట శ్రీనివాస్, సురేష్, కావలి భీమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకట్ చారి, సర్పంచులు బుగ్గ సాలయ్య, గొల్లపల్లి అశోక్, కొమ్ము కృష్ణ, మల్లేష్, పబ్బయి శ్రీశైలం, మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్, సతీష్ పటేల్, కుమారస్వామి గౌడ్, సుదర్శన్ గౌడ్, కృష్ణ రెడ్డి, కౌన్సిలర్ రాజు నాయక్ పెంటయ్య, మురళీ మోహన్ అప్పి, సాదిక్, ముబారక్ అలీఖాన్, సయ్యద్ ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## జనగణనలో ప్రజలు బాధ్యతగా పాల్గొనాలి

**- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి**

**రంగారెడ్డిఅర్బన్,మే13,ప్రభాతవార్త:** భారత ప్రభుత్వం చేపడుతున్న జనగణన-2027 కార్యక్రమంలో భాగంగా ఈ నెల 11న ప్రారంభమైన మొదటి దశ ఇండ్ల జాబితా ఇండ్ల గణన ప్రక్రియలో జిల్లా ప్రజలు, అధికారులు బాధ్యతగా పాల్గొనాలని సి.నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భారత ప్రభుత్వం జనగణన-2027 ప్రక్రియను రెండు దశలుగా నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా మొదటి దశలో మే 11 నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో ఇంటింటికి వచ్చే నమోదు అధికారులకు కుటుంబ సభ్యులు పూర్తి వివరాలు అందించాలని సూచించారు. ప్రజలు ఇచ్చే వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని కలెక్టర్ స్పష్టం చేశారు. దేశ ప్రగతిలో ప్రతి కుటుంబం భాగస్వాములు కావాలంటే సరైన సమాచారాన్ని నమోదు అధికారులకు అందించాలని ఆయన కోరారు. ఇండ్ల గణనలో భాగంగా ఇళ్లు, కుటుంబాలకు సంబంధించిన మొత్తం 33 ప్రశ్నలు అడుగుతారని తెలిపారు. వీటిలో ఇంటి నంబర్, గోడలు, పైకప్పు నిర్మాణ విధానం, సొంత ఇల్లు లేదా అద్దె ఇల్లు, గదుల సంఖ్య వంటి హౌసింగ్ వివరాలు నమోదు చేస్తారని చెప్పారు. అలాగే కుటుంబ సభ్యుల సంఖ్య, కుటుంబ యజమాని పేరు, లింగం, ఎస్సీ, ఎస్టీ లేదా ఇతర వర్గాలకు చెందిన వివరాలు సేకరిస్తారని తెలిపారు. త్రాగునీటి వనరు, మరుగుదొడ్డి సౌకర్యం, వంటగ్యాస్, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల వివరాలతో పాటు ఇంటర్నెట్, స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, టెలివిజన్, ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల వంటి ఆస్తుల వివరాలు కూడా నమోదు చేస్తారని పేర్కొన్నారు. ప్రజలు ఆన్‌లైన్ స్వీయ గణన ద్వారా వివరాలు నమోదు చేసినప్పటికీ, ప్రభుత్వ ఎన్యూమరేటర్లు భౌతికంగా ఇంటికి వచ్చి వివరాలను ధృవీకరిస్తారని తెలిపారు. ఆ సమయంలో ఆన్‌లైన్ ద్వారా పొందిన యస్ ఐడి నంబర్‌ను చూపిస్తే సరిపోతుందని చెప్పారు. అనంతరం ఎన్యూమరేటర్లు తమ డివైజ్‌లలో వివరాలను క్రాస్ వెరిఫై చేసి తుది నిర్ధారణ ఇస్తారని వెల్లడించారు. ఎన్యూమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్‌లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన సమాచారం పూర్తిస్థాయిలో నమోదు చేయాలని, సర్వే ప్రక్రియను వేగవంతంగా మరియు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. ఇండ్ల గణనకు వచ్చే అధికారులకు సరైన సమాచారాన్ని అందించి ప్రజలందరూ సహకరించాలని కలెక్టర్ కోరారు.



కలెక్టర్ సి.నారాయణరెడ్డి ఫైల్ ఫోటో

# అ పల్లె...దేశానికే ఆదర్శం

**గామీణాభివృద్ధిలో "మోత్కుపల్లి"కి జాతీయస్థాయిలో 3వ ర్యాంకు,**

**జూన్ 3న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో రూ, 50,లక్షల అవార్డు ప్రధానం**

**కోట్‌పల్లి, మే 13, ప్రభాతవార్త:** పల్లె సీమలే దేశానికి పట్టుకొమ్మలు, అన్న మాటను నిజం చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో పల్లెలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. గ్రామ పంచాయతీ ప్రగతిలో దుసుకెళుతూ...జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుంది. వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామం ,,గుడ్ గవర్నెన్స్,,విభాగంలో జాతీయ స్థాయిలో అవార్డు దక్కించుకోవడం జరిగింది జాతీయ పురస్కారాల అవార్డు సోంతం చేసుకుంది. ఆ గ్రామం గ్రామీణ పాలనతో దేశంలోనే అగ్రగామిగా నిలిచింది. 2023,2024, ఆర్థిక సంవత్సరం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రామీణాభివృద్ధి, సుస్థిర పరిపాలనలో విశిష్ట ప్రతిభ కనబరిచిన తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ,,దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలలో (డీడీయుపిఎస్‌వీపి) అవార్డు కైవసం చేసుకోని తెలంగాణ రాష్ట్రంలో సరికోత్త రికార్డు సృష్టించింది. తెలంగాణలో రాష్ట్రంలో వికారాబాద్ జిల్లా మోత్కుపల్లి గ్రామ పంచాయతీ జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు అవార్డు జూన్ 3న జరిగే ఢిల్లీలో ప్రత్యేక కార్యక్రమంలో నగదు పురస్కరం రూ,50, లక్షల రూపాయల నగదు అవార్డు అందుకోనుంది,

**మోత్కుపల్లికి రూ,50, లక్షల నగదు పురస్కారం రావడం చాలా సంతోషకరంగా ఉంది, ఎంపీడీఓ సురేందర్‌రెడ్డి, కోట్‌పల్లి**

కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాలు (డీడీయుపీఎస్‌వీపి)కింద రాష్ట్రానికి చెందిన పంచాయతీలకు అవార్డులు రావడం ఇందులో వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామ పంచాయతీ గుడ్ గవర్నెన్స్ విభాగంలో దేశంలోనే 3వ ర్యాంకు సాధించడం చాలా సంతోషకరంగా ఉంది. గ్రామ స్థాయిలో పారదర్శక పరిపాలన, ప్రజల భాగస్వామ్యం, అభివృద్ధి కార్యక్రమాల అమలులో చూపిన ప్రతిభకు గుర్తింపు లభిందన్నారు. గ్రామంలో డిజిటల్ సేవలు, పర్యావరణ పరిరక్షణ సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు సమర్థంగా అమలు చేయడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచారన్నారు. ఈ అవార్డు గ్రామ అభివృద్ధికి మరింత ప్రేరణగా నిలిచి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు అమలు చేయడానికి మార్గదర్శిగా ఉంటుందని అయన ఆశాభావం వ్యక్తం చేశారు.



గుడ్ గవర్నెన్స్ కింద జాతీయ స్థాయిలో 3వ, ర్యాంకు సొంతం చేసుకున్న మోత్కుపల్లి గ్రామ పంచాయతి



అమృతమ్మ నారాయణ,

తెలంగాణ రాష్ట్రంలోనే మోత్కుపల్లి మా గ్రామం జాతీయ గుర్తింపు పోందడం హర్షణీయం, .....బైండ్ల అమృతమ్మ నారాయణ, మోత్కుపల్లి గ్రామ సర్పంచు

కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రకటించిన దీన్ దయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల గుడ్ గవర్నెన్స్ విభాగం కింద మోత్కుపల్లి గ్రామం దేశంలోనే 3,వ ర్యాంకు నిలవడం చాలా సంతోకరంగా ఉంది.



పాండురంగారెడ్డి

2023,2024,లో ఆర్థిక సంవత్సరంలోను జాతీయస్థాయి అవార్డు రావడం హర్షణీయం, పి, పాండురంగారెడ్డి, మోత్కుపల్లి మాజీ సర్పంచు.

2023,2024, గాను ఆర్థిక సంవత్సరంలో గాను గుడ్ గవర్నెన్స్ జాతీయ స్థాయిలో ఎంపీక కావడం అవార్డు రావడం చాలా సంతోషకరంగా ఉంది. 23,24లో ఇంటి పన్నుల వసూలు, ఆన్‌లైన్ నమోదు ,రికార్డుల నిర్వహణ గ్రామంలో సీసీ రోడ్లు, మురుగు కాల్వాలు, స్మాసనవాటిక, క్రీడ ప్రాంగణం, పాఠశాల మౌళిక వసతులు, తాగునీటి సదుపాయం వంటివి పూర్తి చేయడం జరిగిందని ఇందులో రెండు గ్రామాలు జాతీయ స్థాయిలో అవార్డు ప్రకటించడం ఇందులో జాతీయ స్థాయిలో 3వ, ర్యాంకు సాధించడం చాలా సంతోకరంగా ఉందని వారు పేర్కొన్నారు.



అద్రాస్‌పల్లిలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి,పాల్గొన్న కౌన్సిలర్లు, తదితరుల దృశ్యం

## సిసి రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ

**..ఎంపి నిధులు 15లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు శ్రీకారం**

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త:** అద్రాస్‌పల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి భూమి పూజ చేశారు. బుధవారం మూడుచింతల పల్లి మున్సిపల్ పరిధిలోని అద్రాస్‌పల్లి గ్రామంలో ఆయన పలువురు కౌన్సిలర్లతో కలిసి సిసి రోడ్డు నిర్మాణంకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ జాము రవి మాట్లాడుతూ మున్సిపల్ అభివృద్దే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. గ్రామాల్లో కనీస సౌకర్యాలు కల్పించటానికి, అభివృద్ధి పనులు చేపట్టటానికి కృషి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ పవన్‌కుమార్, మున్సిపల్ డిఈ స్ఫూర్తి, కౌన్సిలర్లు పులి ప్రభాకర్, ఆది అజయ్‌కుమార్, నవీన్, గోవర్ధన్‌రెడ్డి, నాయకులు రమేశ్, దత్తుగౌడ్, మండల బిజెపి అధ్యక్షులు టి.నరేందర్‌గౌడ్, నాయకులు మహేశ్‌బాబు, రమేశ్, దయాకర్, నాగేశ్, నవీన్, ముత్యాలు, రాజు, కృష్ణ, నరేందర్, సంజయ్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలియాబాద్ మున్సిపల్ పరిధిలో / అభివృద్ధి పనుల కోసం రూ.3.70కోట్లకు సభలో ఆమోదం

**..ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, అభివృద్ధి పనుల వేగవంతం కోసం కృషి**

**..అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి**

**..జరిగిన మున్సిపల్ పాలకవర్గ సాధారణ సమావేశం**

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త:**

అలియాబాద్ మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో అభివృద్ధి పనుల, మౌళిక వసతుల కల్పన, వివిధ పనుల కోసం 3.70కోట్ల రూపాయలతో పనులు చేపట్టటానికి సభలో పరిపాలన పరంగా ఆమోదం పొందటం జరిగిందని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంటం శిరీషకృష్ణారెడ్డి తెలిపారు. బుధవారం శామీర్‌పేట మండలం అలియాబాద్ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పాలకవర్గం సాధారణ సమావేశం చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మున్సిపల్ పరిధిలో చేపట్టాల్సిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా అవసరాలకు సంబంధించిన అంశాలు, పట్టణ మౌళిక వసతుల అభివృద్ధి, ప్రజా సౌకర్యాల మెరుగుదల పలు అంశాలపై విస్తృతంగా చర్చించి ఈ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా 2026-2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వివిధ అభివృద్ధి పనులు, త్రాగునీటి సరఫరా నిర్వాహణ, డ్రైనేజీ వ్యవస్థ పరిరక్షణ, స్ట్రీట్ లైట్స్ నిర్వాహణ, ఎలక్ట్రికల్ మెయింటనెన్స్, పారిశుద్య నిర్వహణ, కార్యాలయ పరిపాలన, మున్సిపల్ మౌళిక సదుపాయాల అభివృద్ధి పలు అంశాలపై పాలకవర్గం సభ్యులు సుధీర్ఘంగ చర్చించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి మాట్లాడుతూ అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యతను ఇస్తూ రోడ్లు, సిసి రోడ్లు, కాలువలు, వీధిదీపాలు, త్రాగునీటి పైప్‌లైన్లు, పారిశుద్య పనులు, మౌళిక సదుపాయాలు అభివృద్ధి పనుల కోసం రూ.2.25 కోట్లతో చేపట్టటానికి పరిపాలన అమోదం పొందటం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన మౌళిక వసతులు కల్పించటానికి పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయటానికి ఈ నిధులు వినియోగించటం జరుగుతుందన్నారు. త్రాగునీటి సరఫరా నిర్వాహణ, డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతులు, స్ట్రీట్ లైట్స్ నిర్వాహణ, ఎలక్ట్రికల్ మెయింటనెన్స్, పారిశుద్య పనులు, మున్సిపల్ కార్యాలయ నిర్వాహణ అవసరాల కోసం సుమారు 1.43కోట్లతో చేపట్టటానికి సభలో ఆమోదం పొంది మంజూరు తీసుకోవటం జరిగిందని చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి తెలిపారు. దీనిలో మొత్తం సుమారు 3.70కోట్లతో విలువైన వివిధ అభివృద్ధి పనులు చేపట్టటానికి ఆమోదం పొందటం జరిగిందని ఆమె వివరించారు. మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించటానికి పట్టణ అభివృద్ధిని బలోపేతం చేయటానికి దోహదపడనున్నట్లు తెలిపారు. పలువురు వార్డుల కౌన్సిలర్లు తమ వార్డుల్లో ఉన్న ప్రజా సమస్యలను, మౌళిక వసతుల అవసరాలను, త్రాగునీటి సరఫరా సమస్యలు, డ్రైనేజీల వ్యవస్థ మెరుగుదల వంటి, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు, పారిశుద్య అంశాలపై సభలో ప్రస్తావించారు. ప్రజలకు మెరుగైన సేవలు, అందించేందకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సభ్యులు సూచించారు. కొత్తగా మున్సిపాల్టీ ఏర్పడినందున అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు పాలకవర్గం, అధికారులు సమిష్టిగా కృషి చేయాల్సి ఉందని చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి అన్నారు. అన్ని వార్డులకు సమాన ప్రాధాన్యత ఇస్తామని, పారదర్శకంగా పాలన అందిస్తూ నాణ్యమైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చైర్‌పర్సన్ కె.శిరీషకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ సమావేశంలో వైస్‌చైర్మన్ కె.మాలతిమాదవరెడ్డి, కమిషనర్ ఎన్.వెంకట్‌రెడ్డి, వివిధ వార్డుల కౌన్సిలర్లు, ఎంఇఓ, తహసీల్దార్, ఎఇ విద్యుత్, మున్సిపల్ సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





అలియాబాద్ మున్సిపల్ సాదారణ సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కంటం శిరీషకృష్ణారెడ్డి,పాల్గొన్న వైస్‌చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, అధికారుల దృశ్యం

## బక్రీద్ వేళ అక్రమ రవాణాపై పోలీసుల డేగ కన్ను

**ధారూర్ చెక్ పోస్టును ఎస్పీ స్నేహ మెహ్రా ఆకస్మిక తనిఖీ**

**ధారూర్,మే 13,ప్రభాత వార్త:** బక్రీద్ పండుగ దృష్ట్యా జిల్లాలో అక్రమ రవాణాను కట్టడి చేయడమే లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం నిఘాను పటిష్టం చేసింది. ఇందులో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ధారూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సరిహద్దు చెక్ పోస్టులను సందర్శించి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు. పండుగ నేపథ్యంలో పశువులను అక్రమంగా తరలించే వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, తనిఖీల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని ఈ సందర్భంగా ఆమె అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇతర రాష్ట్రాల సరిహద్దుల నుండి పశువుల రవాణాపై నిరంతర నిఘా ఉంచాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. జిల్లాలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని కోరారు. అనంతరం ప్రజలనుద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ రవాణా లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, అంతేకానీ ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని స్పష్టం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమాల్లో ఎస్పీ గారితో పాటు ధారూర్ ఇన్స్పెక్టర్ రఘు రాములు, ఎస్.ఐ రాఘవేందర్, ఎస్ ఐ 2 గోపాల్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




ధారూర్ లో ఏర్పాటుచేసిన చెక్ పోస్ట్ ను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, పక్కన సిఐ రఘురాం

# కొడంగల్ విద్యాభివృద్ధికి సిఎం ప్రత్యేక నిధులు

**-ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలల బలోపేతం**


**-వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ**

**దౌల్తాబాద్,మే 13,ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడంతో పాటు మౌలిక సదుపయాల కల్పనకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ పేర్కొన్నారు. బుధవారం కొడంగల్ 'కడ' కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. కొడంగల్ నియోజకవర్గ విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా నిధులు కేటాయించారని, ఇందులో భాగంగా ఆదనపు తరగతి గదులు, ప్రయోగశాలలు, డిజిటల్ విద్య వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఏఐ సాంకేతికతతో గణితంలో శిక్షణ, హస్నాబాద్‌లో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు, సమీకృత గురుకుల పాఠశాల పనులు వేగంగా సాగుతున్నాయని వివరించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా బడుల్లో మరమ్మత్తులు, తాగునీరు, విద్యుత్ సౌకర్యాలను మెరుగుపరిచామని కలెక్టర్ తెలిపారు. గతేడాది కంటే ఈసారి పదో తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిదులు కలిసికట్టుగా కృషి చేసి 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని పిలుపునిచ్చారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి బయట ఉన్న పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అనంతరం పట్టణంలో కొనసాగుతున్న డిగ్రీ కళాశాల భవనం, డ్రైనేజీ పనులను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీసీఈఓ సుధీర్, కడ ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి, తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీఓ ఉషాశ్రీ, ఎంఈఓ రామ్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ



పాల్గొన్న నియోజకవర్గస్థాయి ప్రజాప్రతినిధులు

## దరఖాస్తుల ఆహ్వానం

**శంకర్‌పల్లి, మే 13, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ప్రవేశ ప్రకటన 2026 2027. తెలంగాణ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ ప్రారంభం తేదీ 14/5/26 నుండి 25/5/26 వరకు. అడ్మిషన్స్ కోసం దరఖాస్తు చేసుకోవాలని మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఏసీఈ కోర్సుల్లో చేరాలనుకున్నవారు దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో టెన్త్ ఫలితాల్లో ప్రతిభలు చాటిన బాలికలు

**శామీర్‌పేట, మే 13, ప్రభాతవార్త:**
మూడుచింతలపల్లి మండల స్థాయిలో పదవతరగతి ఫలితాల్లో మొదటి ర్యాంకును సాధించిన లక్ష్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కె.హారికకు మూడుచింతలపల్లి మున్సిపల్ చైర్మన్ జాము రవి నగదు బహుమతిగా 10వేల110రూపాయలు అందజేశారు. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ విద్యా కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఆ తరువాత ఈ పాఠశాల నుంచి మండల స్థాయిలో పదవతరగతిలో మొదటి ర్యాంకును సాధించిన కె.హారికకు 10,110రూపాయలు (ప్రథమ



బహుమతిగా నగదు అవార్డు)ను, రెండవ ర్యాంకు సాధించిన విద్యార్థిని పి.మనస్వినికి 5,100రూపాయలు ద్వితీయ బహుమతి నగదు అవార్డును మున్సిపల్ చైర్మన్ జాము రవి అందజేశారు. భవిషత్‌లో విద్యాపరంగ తన వంతు సహకారం ఉంటుందని ఉన్నత చదువులు చదవాలని వారికి ఆయన సూచించారు. ఆ తరువాత ఆ విద్యార్థినిలను సన్మానించి నగదు బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ జాము రవితో పాటు ఎంఇఓ భాగ్యమణి, కౌన్సిలర్లు చిన్నలచ్చ సరిత, గొంది శ్రీవాణి, కొంపల్లి మాదవి,గోవర్దన్‌రెడ్డి, అజయ్‌కుమార్, నవీన్, రమేశ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, దత్తుగౌడ్, భూమేశ్‌గౌడ్, సాయి, ఉపాద్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన గుజ్జుల మహేష్



**తలకొండపల్లి మే 13 ,ప్రభాతవార్త:**
రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్ కొప్పు శెట్టి కిరణ్మయి ని బుధవారం నాడు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ కలిశారు. రంగారెడ్డి జిల్లా నూతనంగా పదవి చేపట్టిన అదనపు కలెక్టర్ కిరణ్మయిని జిల్లా కార్యాలయంలో కలిసి బోకే శాలువాతో గుజ్జుల మహేష్ సన్మానించారు.

## మత్స్యకారుల సంఘం సభ్యులకు ఘన సన్మానం




**తల కొండపల్లి మే 13, ప్రభాతవార్త;**
తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన మత్స్యకారుల సహకార సంఘం సభ్యులకు బుధవారం నాడు గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. రాంపూర్ గ్రామంలో మత్స్యకారుల సహకార సంఘం చైర్మన్, ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గ్రామ స్పెషల్ ఆఫీసర్ తో పూర్తి చేయించారు. అనంతరం వారికి శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ గ్రామంలోని మత్స్యకారుల కోసం ప్రభుత్వం నుంచే అందే అవకాశాలను సంఘ సభ్యులకు అందజేయాలని, వారి అభ్యున్నతికి కృషి చేయాలని ఈ సందర్భంగా వారు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు, గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయ, నాయకులు కటికల యాదయ్య సప్పిడి జానీయా ముత్తాల రవీందర్ గౌడ్ సప్పిడి పాండు రమేష్ రొయ్యల మహేష్ రొయ్యల శీను శివ సప్పిడి శివ రాములు తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**కొడంగల్,మే 13ప్రభాతవార్త:**
ప్రజా సంక్షేమం,అభివృద్ధికి ప్రబుత్వం పెద్దపీత వేస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి అన్నారు.బుధవారం స్దానిక కడా కార్యాలయంలో విద్యావారోత్స వాల్లో పాల్గొన్న ఆయన కొడంగల్ నియోజకవర్గంలోని లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ,షాదీముబారక్ చెక్కులను కడా ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి,జిల్లా గ్రంధాలయ సంస్ద చైర్మేన్ రాజేష్‌రెడ్డి,మున్సిపల్ చైర్మేన్ నందారం ప్రశాంత్,మార్కెట్ కమిటీ చైర్మేన్ అంబయ్యగౌడ్‌లతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రబుత్వం విద్య,వైద్యానికి ప్రాధాన్యత ఇస్తు ప్రజా సంక్షేమానికి పెద్ద పీఠ వేస్తుందన్నారు.గ్రామాల్లో బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పిస్తూ విద్యాభివృద్ధికి స్దానిక ప్రజా ప్రతనిధులు కృసి చేయాలన్నారు.విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు.కొడంగల్ నియోజకవర్గంలో అభివృద్ధి కోసం ప్రణాళికతో ముందుకు వెళ్తున్నట్లు తెలిపారు.గ్రామాల్లో సమసయలు ఉంటే కడా ప్రత్యేకాధికారి దృష్టికి తీసుకురావాలని అన్నారు.నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్,దుద్యాల,దౌల్తాబాద్ తదితర మండలాల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వేగవంతంతో పూర్తి చేయాలన్నారు.అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మేన్ శంకర్‌నాయక్,వివిధ గ్రామాల సర్పంచ్‌లు రాధశ్రీనివాస్‌రెడ్డి,దత్తాత్రేయరావు,తహాశీల్దార్ రాంబాబు,ఎంపీడీఓ ఉషశ్రీ,ఎంఈఓ రాంరెడ్డిలతో పాటు మున్సిపల్ కౌన్సిలర్‌లు తదితరులు పాల్గొన్నారు.



లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కును అందిస్తున్న తిరుపతిరెడ్డి

## హమాలీలు రాగానే ధాన్యం కొనుగోళ్లు వేగవంతం

**ఘట్‌కేసర్, మే 13, ప్రభాతవార్త:** వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో హమాలీల కొరత కారణంగా కొనుగోలు ప్రక్రియకు ఆలస్యం అవుతుందని ఘట్‌కేసర్ రైతు సేవా సహకార సంఘం మేనేజింగ్ డైరక్టర్ రాహుల్‌రాజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సొసైటీ ద్వారా ఘట్‌కేసర్ మండల పరిధిలో గత సీజన్ నుంచి ఐదు ధాన్యం కొనుగోలు కేంద్రాలు నిర్వహించడం జరుగుతుందని, ప్రస్తుత రబీ సీజన్‌లో ఎదులాబాద్, మాదారం కేంద్రాల్లో వరిధాన్యం కొనుగోలు సాగుతుందని తెలిపారు. బీహార్ రాష్ట్రంలో వర్షాలు, ఇతర కారణాలతో ఈసీజన్‌లో హమాలీలు ఎక్కువగా రాలేకపోయారని పేర్కొన్నారు. పౌరసరఫరాలశాఖ నుంచి వచ్చిన హమాలీ, స్థానిక, ఆంధ్రా హమాలీలతో ధాన్యం కొనుగోలు జరుగుతుందని తెలిపారు. బీహారి హమాలీలు కూడా అందుబాటులోకి వచ్చిన వెంటనే కొనుగోళ్లు జోరుగా చేస్తామని, ఎండలు ఎక్కువగా ఉండటంతో కేంద్రాలలో రైతులకు త్రాగునీటి సదుపాయం కల్పించి ధాన్యం సేకరణ నిర్వహిస్తున్నామని సొసైటీ ఎండి రాహుల్‌రాజ్ తెలియజేశారు.

## ఇందిరమ్మ ఇళ్లతో పేదల జీవితాల్లో వెలుగులు

**ఘట్‌కేసర్, మే 13, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కళ నెరవేరుతుందని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్ డివిజన్ ఘణాపూర్ పరిధిలోని ఫకీర్‌టెక్యా తండాలో వద్యా జ్యోతి, నానావత్ బుజ్జిల నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి రిబ్బన్ కత్తిరించి ఇండ్లను ప్రారంభించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇళ్లు లేని నిరుపేదల కలల్ని సాకారం చేస్తూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి రూ.5 లక్షల చొప్పున కేటాయిస్తుందన్నారు.



ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా అధికారులు ఇళ్ల నిర్మాణాలు చేయిస్తూ త్వరగా గృహ ప్రవేశాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను దశలవారిగా నెరవేర్చుతూ సంక్షేమ పథకాల అమలులో దూసుకుపోతుందని ఇందిరాగాంధీ ఆశయాల మేరకు పేదలకు ఇళ్లను నిర్మించి ఇస్తుందని మహేశ్‌గౌడ్ పేర్కొన్నారు.ఈసందర్భంగా విచ్చేసిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులను శాలువాలతో సన్మానించి మిఠాయి తినిపించారు. ఈకార్యక్రమంలో ఘణాపూర్ మాజీ సర్పంచులు నానావత్ రూప్‌సింగ్‌నాయక్, వేముల మమతగౌడ్, బద్దం గోపాల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచులు వేముల సత్తయ్యగౌడ్, ఇందిరమ్మ కమిటి సభ్యులు గుర్జకుంట నర్సింహ్మా, నానావత్ శివాజీనాయక్, మాజీ వార్డుసభ్యులు బింగి సురేశ్‌గౌడ్, వద్యా జయంధర్‌నాయక్, వద్యా చాందీనాయక్, నానావత్ సురేశ్‌నాయక్, రమావత్ రాణి, నాయకులు కొమిరిశెట్టి శ్రావణ్‌కుమార్, వద్యా సురేశ్‌నాయక్, వద్యా దేవ్‌సింగ్‌నాయక్, మూడావత్ చందర్, నానావత్ రాజ్‌కుమార్, రమావత్ మల్లిఖార్జున్ పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు

**-జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**

**వికారాబాద్, ప్రభాతవార్త :** పశువుల అక్రమ రవాణా నిరోధానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్సు హాలులో బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పశువుల అక్రమ రవాణా నిరోధం, జంతు సంక్షేమ నియమాల అమలుపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షి ంచారు. బక్రీద్ పండుగను దృష్టిలో పెట్టుకుని ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. జంతు సంక్షేమం కోసం ఉద్దేశించిన చట్టాల ఉల్లంఘన జరగకుండా చూడాలని అన్నారు. గోవధ నిషేధ చట్టం ప్రకారం గోవులను వధించడంపై నిషేధం ఉందని, ఈ విషయాలపై ప్రజలకు విస్తృతస్థాయిలో అవగాహన కల్పిస్తూ, ఎక్కడ కూడా గోవులు వధించకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోడ్లపై ఎక్కడబడితే అక్కడ వధించరాదని సూచించారు. పశువులను తరలించడానికి, వాటిని వధించడానికి ముందు తప్పనిసరిగా పశు వైద్యాధికారిచే ధ్రువీకరణ పొందాలని అన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దీపక్ తివారి

బక్రీద్ పండుగ దృష్ట్యా వెటర్నరీ వైద్యులు అన్ని చోట్ల సరిపడా సంఖ్యలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని పశు సంవర్ధక శాఖ అధికారులను ఆదేశించారు. పశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు జిల్లా చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నామని ఎస్పి తెలిపారు. రెవెన్యూ, పోలీస్, రవాణా శాఖలకు చెందిన అధికారులు నిరంతరం నిఘా ఉండేలా పర్యవేక్షణ జరపాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా పశువులను తరలిస్తే వెంటనే సీజ్ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పశువుల అక్రమ రవాణాకు సంబంధించి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించాలని, క్షేత్రస్థాయికి వెళ్లి శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా సంయమనంతో వ్యవహరిస్తూ అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీజ్ చేసిన పశువులకు తగిన షెల్టర్ కల్పిస్తూ, వాటికి పశుగ్రాసం, నీటి వసతి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. వ్యర్థాలను ఎక్కడబడితే అక్కడ పారవేయకుండా చూడాలని, వ్యర్థాలను జనావాసాలకు దూరంగా తరలించేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని మున్సిపల్, పంచాయతీరాజ్ శాఖల అధికారులకు సూచించారు. సున్నితమైన, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో బక్రీద్ పండుగ వేడుకలు జరిగేలా కృషి చేయాలని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, పశు సంవర్ధక శాఖ అధికారి సదానందం, పరిగి, కొడంగల్, తాండూర్, వికారాబాద్ మున్సిపల్ కమిషనర్ లు, డిఎస్ పి లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కేంద్రాల్లో కొనుగోలు షురూ..

**..మేడ్చల్ జిల్లాలో 15కేంద్రాల ఏర్పాటు..విక్రయానికి ధాన్యంను చేరవేస్తున్న రైతులు**

**..మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాలతో సంబంధిత అధికారుల పర్యవేక్షణ**

**..ఇప్పటికే జిల్లాలో 638మెట్రిక్ టన్నుల వరిధాన్యం కొనుగోలు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 13, ప్రభాతవార్త:**
మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభమైనాయి. రైతులు పండించిన పంట వరిధాన్యంను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలకు రైతులు బస్తాల్లో వరిధాన్యంను తీసుకవచ్చి అమ్ముకుంటున్నారు. మేడ్చల్ జిల్లాలో 15 వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను అదికారికంగ ప్రారంభించారు. జిల్లాలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, రైతులు సెంటర్లకు వరిధాన్యంను తీసుకవచ్చి విక్రయించుకునేలా జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు చేపట్టింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాలతో జిల్లా సంబంధిత అధికారులు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను పర్యవేక్షించి ముమ్మరంగా కొనుగోలు జరిగేలా తగు చర్యలు చేపడుతున్నారు. జిల్లాలో ఘట్‌కేసర్ మండలంలోని రైతు సేవా సహకార సంఘం వారి ఆద్వర్యంలో ఐదు కేంద్రాలు ఏర్పాటు చేయటం జరిగింది.



మేడ్చల్ జిల్లాలో వరిధాన్యం కేంద్రాల్లో కొనుగోలు ప్రారంభమైన దృశ్యం



జిల్లాలో వరిధాన్యం కొనుగోలు చేసి రైస్‌మిల్లులకు తరలించటానికి లారీల్లో బస్తాలు లోడ్ చేస్తున్న దృశ్యం

ఎదులాబాద్, మాదారం, ప్రతాపసింగారం, అంకుషాపూర్, ఔషాపూర్ గ్రామాల్లో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.

అదే విధంగా శామీర్‌పేట, మూడుచింతలపల్లి, కీసర, మేడ్చల్ మండలాల్లోనూ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించటం జరిగింది. జిల్లాలో ఇప్పటి వరకు 638మెట్రిక్ టన్నుల దాన్యంను రైతుల నుంచి కొనుగోలు చేసినట్లు సంబంధిత అధికారులు తెలిపారు. మాదారం, ఎదులాబాద్ సెంటర్లలో 223టన్నుల ధాన్యంను కొనుగోలు చేశామన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు, బస్తాలు తీసుకుని రైతులు సెంటర్లకు ధాన్యంను తీసుకవస్తున్నట్లు తెలిపారు.

రైతులు అందరు తమ తమ ధాన్యాన్ని శుభ్రపరుచుకుని నాణ్యత ప్రమాణాల మేరకు వరిధాన్యంను సెంటర్లకు తీసుకుని రావాలని, కేంద్రాల నిర్వాహకులకు సహకరించాలన్నారు.



ఘట్‌కేసర్ శివారెడ్డిగూడలో హనుమాన్ శోభాయాత్ర ప్రారంభిస్తున్న దృశ్యం

## ఘట్‌కేసర్‌లో ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

**ఘట్‌కేసర్, మే 13, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా జరిగింది. హనుమజ్జయంతిని పురస్కరించుకొని స్థానిక భజరంగ్‌దళ్‌సేవా సంస్థ ఆధ్వర్యంలో సాయంత్రం యాత్ర అంగరంగ వైభవంగా నిర్వహించారు. శివారెడ్డిగూడలోని దండ్లగడ్డ శ్రీపసన్నవీరాంజనేయస్వామి ఆవరణలో భజరంగ్‌దళ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తకొండ శ్రీకాంత్ విచ్చేయగా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్బసాని యాదగిరియాదవ్, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కొంతం నర్సింహ్మారెడ్డి, బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ బండారి అంజనేయులులు పాల్గొని కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి శోభాయాత్రను ప్రారంభించారు. ఈసందర్భంగా భజరంగ్‌ధళ్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాల్గొన్న నాయకులను సన్మానించారు. శ్రీరాములు, హనుమాన్, వీరశివాజీ భారీ విగ్రహాలు పట్టణంలో ఊరేగించారు. లైట్ల వెలుగులు, బ్యాడ్‌మేళాలు, టపాసుల శబ్దాలు, ఆకాశంలో మిరుమిట్లుగొల్పే కాంతులు యువకుల నృత్యాలు, జైహనుమాన్, జైశ్రీరామ్ అనే నామస్మరణ మధ్య యాత్ర జరిగింది. శివారెడ్డిగూడ నుంచి ప్రారంభమైన యాత్ర జాతీయరహదారి మీదుగా అంబేద్కర్‌చౌరస్తా, బస్‌టెర్మినల్, ఎదులాబాద్ రోడ్డు మీదుగా పోచమ్మ గుడి వరకు కొనసాగింది. ఈసందర్భంగా భక్తులకు పులిహోర ప్రసాదం వితరణ చేశారు. వాసవి టవర్ వద్ద అన్నదానం, భక్తులకు మజ్జిగ, త్రాగునీటిని పంపిణీ చేశారు. పట్టణంలో కాషాయపు జెండాలను కట్టి జైహనుమాన్ పాటలతో హోరెత్తించారు. ఈకార్యక్రమంలో భజరంగ్‌దళ్ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్, కెఎల్‌జి ప్రసాద్, సాల్వేరు రఘు, న్యాయవాది లంబ సత్యనారాయణ, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి బూర్గు చంద్రశేఖర్‌గుప్తా, నాయకులు అబ్బగౌని నాగరాజుగౌడ్, కొమ్మిడి జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, వెంకట్‌రాంరెడ్డి, పొత్కరి మల్లిఖార్జున్‌రాజు, బొక్క సంజీవరెడ్డి, చందుపట్ల మహేందర్‌రెడ్డి, శ్రావణ్, ఉదయ్‌కిరణ్, గణేశ్‌గౌడ్, మహేందర్ యాదవ్, నర్సింగ్‌రావు, శ్రీధర్, వెంకటేశ్, రమేశ్, గాజుల కృష్ణయాదవ్, సంతోష్, విజయ్, మామిండ్ల గణేశ్, నవీన్, శశిధర్, కిరణ్, అరవింద్, నరేశ, శ్రీనివాస్, రాకేశ్, శివానంద్, అఖిల్, అభినవ్‌రెడ్డి, అజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గీతామందిర్‌లో శ్రీమద్భవద్గీతా శిక్షణా శిబిరం ప్రారంభం



గీతామందిర్‌లో శిక్షణ ఇస్తున్న సదానందయోగీశ్వరులు

**ఘట్‌కేసర్, మే 13, ప్రభాతవార్త:** సమాజంలో ఆధ్యాత్మిక విద్య కరువై పోతున్న తరుణంలో నేటి తరం పిల్లలకు హిందూ సంస్కృతి, సాంప్రదాయాల గొప్పతనాన్ని నేర్పించేందుకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీసదానంద యోగీశ్వరులు తెలిపారు. శ్రీజగదీశ్వర్‌స్వామి ఆశీస్సులతో ఘట్‌కేసర్ డివిజన్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో బుధవారం శ్రీమద్భవద్గీతా శిక్షణా శిబిరం ప్రారంభించారు. వేసవి సెలవుల సందర్భంగా విద్యార్థులకు ఈనెల 19వ తేదీ వరకు గీతామందిర్‌లో ఉదయం 6:30 గంటల నుంచి రాత్రి 8:30 గంటల వరకు వారం రోజుల పాటు శ్రీమద్భవద్గీతా, రామాయణం, భాగవతం, హనుమాన్‌చాలీసా, భజనలు, కోలాటం, హార్మోనియం, తబలా, డోలక్, యోగ, దైవప్రార్థణ తదితర అంశాలు నేర్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. 6వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు శిక్షణా అవకాశం ఉంటుందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు శ్రీమద్భవద్గీతా భక్త సమాజం సెల్: 8978092974, 8143455596 లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.



## నేత్రపర్వంగా హనుమాన్ జయంతి

**నాంపల్లి, మే 13 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ ఆధ్వర్యంలో గాంధీనగర్ ఎస్‌బిహెచ్ కాలనీ వద్దనున్న అతిపురాతన శ్రీ సంగమేశ్వరస్వామి, శ్రీ వేంకట ేశ్వరస్వామి వార్ల దేవాలయంలో శ్రీ హనుమజ్జయంతి ఉత్స వాలు నేత్రపర్వంగా జరిగాయి. వైశాఖ బహుళ దశమి, పూ ర్వాభాద్ర నక్షత్రం సందర్భంగా శ్రీ హనుమజ్జయంతిని పురస్కరించుకుని తెల్లవారుఝామున ఉదయం 5గంటలకు ఆలయంలోని శ్రీ భక్త ఆంజనేయస్వామి వారి ఆలయ అర్చకస్వాములు పంచామృత, సింధూరాభిషేకాలు, దివ్యాలం కరణ, తదుపరి తమలపాకులతో విశేష సహస్రనామ, అష్టో త్తర శతనామార్చనలు 7గంటల వరకు, ఆంజనేయస్వామికి ఆకుపూజలు మధ్యాహ్నం 12గంటల వరకు నిర్విరామంగా జరిపించారు. అనంతరం ఉదయం 9గంటల నుండి 11.30 గంటల వరకు పెద్దయెత్తున వేదమంత్రోచ్చారణల, అశేష భక్తజన సందోహం తరలిరాగా శ్రీ మన్యుసూక్త హోమం అత్యంత అద్భుతంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చివరిగా పూజలు నిర్వహించిన, విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాల వితరణ కావించారు. శ్రీ హనుమజ్జయంతి సందర్భంగా రాత్రి వరకు అధికసంఖ్యలో ఆంజనేయస్వామి భక్తులు స్వా మివారిని దర్శించుకుని తన్మయులయ్యారు.



బీకే గూడాలో డిప్యూటీ కమిషనర్ సుజాతతో మాట్లాడుతున్న మర్రి.

## ఓట్ల తొలగింపుపై దుష్ప్రచారం వద్దు

**బేగంపేట మే 13,ప్రభాతవార్త**
ఓటర్ల జాబితాలో అక్రమాలను అరికట్టేందుకు చేపట్టిన ప్రత్యే క ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను ఏ ఒక్క కులానికో,మతానికో అపాదించి చూడవద్దని బీజేపీ సీనియర్ నాయకులు మర్రిశశిధర్‌రెడ్డి కోరారు.బుధవారం సాయంత్రం బల్కంపేట బీకే గూడాలోని మున్సిపల్ కార్యాలయంలో డిప్యూటీ కమీషనర్ సుజాతతో ఆయన భేటీ అయ్యారు.ఈ సందర్బంగా నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న ఓట్ల సవర ణ,భోగస్ ఓట్ల తొలగింపు ప్రక్రియపై సుదీర్ఘంగా చర్చిం చారు.అనంతరం మర్రి శశిధర్‌రెడ్డి మాట్లాడుతూ ఓట్ల తొల గింపు అనేది కేవలం ఎన్నికల పారదర్శకత కోసమే తప్ప, రాజకీయ ప్రయోజనాల కోసం కాదని,స్పష్టం చేశారు.గతంలో బెంగాల్ లో తొలగించిన 90లక్షల భోగస్ ఓట్లలో ముస్లీం వర్గానికి చెందినవి కేవలం 30లక్షలు మాత్రమేనని,మిగిలిన 60లక్షల ఓట్లు ఇతర వర్గాలవేనని ఆయన ఉదాహరించారు. దీన్ని బట్టి చూస్తే అధికారులు నిష్పక్షిపాతంగా వ్యవహరిస్తా రని అర్థమవుతుందని,అనవసరంగా ఈ ప్రక్రియను భూత ద్దంలో చూసి గందరగోళం సృష్టించవద్దని హితవు పలికారు. కేవలం అర్హులైన వారికి ఓటు హక్కు కలిగి ఉండాలన్నదే తమ ఉద్దేశ్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర యువనాయకులు మర్రి పురురవారెడ్డి,దయానంద్,ఆకుల మహేష్, క్రాంతి కుమార్, నరేందర్,గుంటి సత్యనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలి



అలయంలో పూజలు చేస్తున్న జంపననప్రతాప్ తదితరులు

**కంటోన్మెంట్,మే 13 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ 1వ వార్డు జయ నగర్‌లోని శ్రీ శివ సాయిరాం దేవస్థానం 21వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్ర తాప్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానసిక ప్రశాంతతకు దేవుళ్లను పూజించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతిని ధులు సాయిబాబా, డాక్టర్ భాస్కర్ బాబు, శర్మ పాల్గొన్నారు.

## ఘర్షణవద్దన్నందుకు బీరుసీసాతో దాడి

**జూబ్లీహిల్స్, మే 13, ప్రభాతవార్త:**
గొడవ చేయకుండా వెళ్లమని చెప్పినందుకు బీరు సీసాతో దాడికి పాల్పడిన సంఘటన బోరబండ ఠాణా పరిధిలో చోటుచేసుకొంది. బోరబండ పోలీసుల కథనం ప్రకారం.. బోరబండలోని సోని కాకతీయ వైన్స్ ముందు ముదావత్ కమలానాయక్ వాటర్ ప్యాకెట్లు విక్రయిస్తుంటాడు. బోరబండ ఎన్ఆర్ఆర్‌పురంకు చెందిన పరేలా ప్రకాశ్ అలియాస్ బలాల మద్యం మత్తులో అక్కడికి వచ్చి న్యూసెన్స్ కు పాల్పడటమే కాకుండా అక్కడున్నవారితో గొడవకు దిగాడు. దీంతో అతన్ని అక్కడి నుంచి గొడవ చేయకుండా వెళ్లమని కమలానాయక్ చెప్పడంతో కోపగించుకున్న బలాల బీరు సీసాతో అతని తలపై దాడికి పాల్పడ్డాడు. దీంతో అతనికి తీవ్ర గాయలయ్యాయి. బాధితుడు బోరబండ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీ సులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**పెళ్లి పేరుతో మోసం చేసిన**

## వ్యక్తిపై కేసు నమోదు

**జూబ్లీహిల్స్, మే 13, ప్రభాతవార్త:**
పెళ్లి పేరుతో మోసానికి పాల్పడిన సంఘటనలో బాధిత యువ తి ఫిర్యాదు మేరకు ఒక వ్యక్తిపై కేసు నమోదైంది. మధురా నగర్ పోలీసుల కథనం ప్రకారం.. సూరారం ప్రాంతానికి చెందిన పేరవాలి నరేష్‌కు 2020లో యూసుఫ్‌గూడలో ఒక మహిళతో పరిచయం ఏర్పడింది. పెళ్లి చేసుకుంటానని నమ్మిం చడంతో అతని మాటలు నమ్మిన యువతి అతనితో సంబం ధం కొనసాగించింది.

ఈ క్రమంలో యూసుఫ్‌గూడ, కృష్ణా నగర్ ప్రాంతాల్లో అద్దె గదుల్లో పెళ్లి పేరుతో పలుమార్లు శారీర క సంబంధం పెట్టుకున్నాడు. 2024 ఏప్రిల్‌లో యువతి గర్భ వతి కాగా బొప్పాయి తినిపించి గర్భస్రావం జరిగేలా చేశాడు. అనంతరం ఇద్దరి మధ్య విభేదాలు తలెత్తడంతో నరేష్ ఆమెను వదిలేసి ప్రవళిక అనే మరో మహిళతో సూరారంలో కలిసి నివసిస్తున్నాడు. ఈ విషయం తెలిసి అక్కడికి వెళ్లిన బాధిత యువతిపై అతను దాడి చేశాడు. బాధితురాలు తొలుత జగ ద్గిరిగుట్ట ఠాణాలో ఫిర్యాదు చేయగా అక్కడి పోలీసులు కేసు నమోదు చేసి జీరో ఎఫ్ఐఆర్ కింద మధురానగర్ ఠాణాకు తర లించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# మున్నూరు సోమారం చెరువు వద్ద షూటింగ్ దందా

**...నిబంధనలు గాలికి.. కాసుల వేటలో అక్రమార్కులు..!**

**...ప్రైవేట్ స్టూడియోగా మారిన చెరువు అంచు**

**...ఆదాయానికి గండి**

**ధారూర్, మే 13, ప్రభాత వార్త:** ప్రకృతి ఒడిలో ప్రశాంతంగా ఉండాల్సిన చెరువు కట్ట ఇప్పుడు అక్రమ వ్యాపారానికి వేదికైంది. ధారూర్ మండల పరిధిలోని మున్నూరు సోమారం గ్రామశివారులో ఉన్న చెరువుఅంచున కొందరు వ్యక్తులు యథేచ్ఛగా సాగిస్తున్న ప్రివెడ్డింగ్ షూటింగ్‌లు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. వికారాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి నేతృత్వంలో ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేస్తూ, ఎటువంటి అనుమతులు లేకుండానే ఇక్కడ భారీఎత్తున వాణిజ్యకార్యకలాపాలు సాగిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గత కొన్ని నెలలుగా మున్నూరు సోమారం చెరువు పరిసరాలను ఒక ప్రైవేట్ స్టూడియోగా మార్చేశారు. చెరువు అంచున కృత్రిమ చెట్లు, విదేశీ తరహా గుడారాలు ఏర్పాటు చేయడమే కాకుండా, పాతకాలపు వాహనాలు (వింటేజ్ కార్లు), గుర్రాలను తీసుకువచ్చి భారీ సెట్టింగ్‌లు వేస్తున్నారు. గుర్రపు స్వారీలు, పాత వాహనాల డ్రైవింగ్‌లతో అక్కడ ప్రతిరోజూ పండుగ వాతావరణం కనిపిస్తున్నా, దీని వెనుక పెద్ద ఎత్తున నిబంధనల ఉల్లంఘన జరుగుతోంది. షూటింగ్ అవసరాల కోసం చెరువు కట్టపైకి కార్లు వెళ్లేందుకు వీలుగా, కట్టను ఎక్కడ పడితే అక్కడ తవ్వి అనధికారికంగా రోడ్లు నిర్మించడం ఇరిగేషన్ నిబంధనలకు విరుద్ధమని పర్యావరణ ప్రేమికులు మండిపడుతున్నారు. ఇది



ఆయకట్టను తవ్వి రోడ్డు వేసుకున్న దృశ్యం

చెరువు పటిష్టతకు ముప్పు తెచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. నీటి లోతుపై అవగాహన లేని పర్యాటకులు, కనీసం లైఫ్ జాకెట్లు కూడా లేకుండా కృత్రిమంగా తయారు చేసిన వంతెనలపై, పడవలపై ఫోటోలకు ఫోజులిస్తున్నారు. ఏ చిన్న ప్రమాదం జరిగినా ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉంది. ఇక రాత్రి సమయాల్లో సైతం భారీ లైట్లు, జనరేటర్లు ఏర్పాటు చేసి షూటింగ్‌లు నిర్వహిస్తూ అటవీ ప్రాంతాన్ని తలపించే ఆ పరిసరాల్లో వన్యప్రాణులకు, స్థానికులకు ఇబ్బంది కలిగిస్తున్నారు. అనుమతులు లేకుండానే భారీ డ్రోన్లను గాలిలోకి ఎగురవేస్తూ నిబంధనలను తుంగలో తొక్కుతున్నారు.

శని, ఆదివారాలు వస్తే ఈ ప్రాంతం వందలాది కార్లతో కిక్కిరిసిపోతోంది.



చెరువు అంచున గుర్రాలతో షూటింగ్ చేస్తున్న దృశ్యం

ఒక్కో షూటింగ్ బృందం నుంచి నిర్వాహకులు భారీగా వసూలు చేస్తున్నప్పటికీ, గ్రామ పంచాయతీకి కానీ, సంబంధిత శాఖలకు కానీ నయా పైసా ఆదాయం రావడం లేదని సమాచారం. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయానికి అక్రమార్కులు గండి కొడుతూ లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. స్థానికంగా కొంతమంది అండదండలు ఉండటం వల్లే ఈ అక్రమ వ్యాపారం సాగుతోందని గ్రామస్థులు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా పంచాయతీరాజ్, ఇరిగేషన్, పోలీస్ శాఖలు సమన్వయంతో స్పందించి, అనుమతులు లేని ఈ షూటింగ్‌లపై విచారణ జరపాలని, చెరువు కట్టను ధ్వంసం చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

**.. ఎమ్మెల్యేకు స్థానికుల అభినందనలు**

**పెద్దేముల్, మే 13, ప్రభాతవార్త:** తాండూరు నియోజకవర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు. నియోజకవర్గ పర్యటనలో భాగంగా అంతారం తాండా నుంచి వస్తున్న సమయంలో మల్‌రెడ్డిరెడ్డి రహదారి పక్కన కూర్చొని సహాయం కోరుతున్న దివ్యాంగ మహిళలను గమనించిన ఎమ్మెల్యే వెంటనే తన వాహనాన్ని ఆపి ఆమె వద్దకు వెళ్ళి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆ మహిళా తనకు దివ్యాంగ పించన్ మంజూరు చేయాలని, అదేవిధంగా ఇందిరమ్మ ఇళ్ళు కల్పించాలని ఎమ్మెల్యేకు కోరగా, ఆమె సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి అర్హత ప్రకారం దివ్యాంగ పింఛన్, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామ్యం అవుతూ ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషిచేస్తున్న ఎమ్మెల్యే సేవా భావాన్ని స్థానిక ప్రజలు అభినందించారు.



దివ్యాంగ మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## గ్రామ పాలనలో మానవీయతకు ప్రాధాన్యం



కూలీలకు టాటా గ్లూకొను పంపిణి చేస్తున్న సర్పంచ్

**పెద్దేముల్, మే 13, ప్రభాతవార్త:** గ్రామ పాలనలో మానవీయతకు ప్రాధాన్యం ఇస్తామని సర్పంచ్ గుడిసే చంద్రకళ అన్నారు. బుధవారం పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లి గ్రామపరిధిలో నిర్వహిస్తున్న ఉపాధి పనుల కూలీలకు 200 టాటా గ్లూకొ (ప్యాకెట్ల)ను పంపిణి చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రకళ మాట్లాడుతూ వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని కూలీల ఆరోగ్య రక్షణ కోసం ముందస్తు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. పని ప్రదేశంలో అలసట, నీరసం, తగ్గించేందుకు పానీయాలు శక్తివంతంగా పనిచేస్తాయని అన్నారు. కూలీల శ్రమకు గుర్తింపుగా ఇట్టి కార్యక్రమం చేపట్టామని, ఆరోగ్యం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. గ్రామ అభివృద్ధికి తమ సహకారం యధావిధిగా కొనసాగిస్తామని, మునుముందు గ్రామ స్థాయిలో సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యమిస్తామని అన్నారు. సర్పంచ్ స్వయంగా తమ వద్దకు వచ్చి గ్లూకోజ్‌ను అందించడం పట్ల కూలీలు సంతోషం వ్యక్తంచేశారు. ఎస్‌సి స్మశానవాటిక వద్ద చాలకాలంగా ప్రమాదకరంగా ఉన్న కాలువను సర్పంచ్ చంద్రకళ జెసిబితో పూడ్చివేయించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ముకుంద, వార్డు మెంబర్ ఉలేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ తాజా మాజి అధ్యక్షుడు అనిఫ్, సీనియర్ నాయకులు బుద్దారం నాగేష్, పల్లె రవి, శ్రీనివాస్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రవేశం కొరకు దరఖాస్తులు చేసుకోవాలి

**...ప్రిన్సిపాల్ గాయత్రి**

**పెద్దేముల్, మే 13, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం గొట్లపల్లి మాడల్ స్కూల్‌లో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ గాయత్రి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గాయత్రి మాట్లాడుతూ ఇంటర్ మొదటి సంవత్సరంలో యంపిసి, బైపిసి, సిఇసి, ఎఇసి గ్రూపులో ప్రవేశం కోసం ప్రక్రియ ప్రారంభమైందని అన్నారు. ఆసక్తి గల విద్యార్థులు తమ ఎస్ఎస్‌సి మార్కుల కాపిని అప్లికేషన్ ఫారమ్‌కు జతచేసి ఈ నెల 25 తేది వరకు కళాశాల కార్యాలయంతో సమర్పించాలని అన్నారు. కళాశాలలో 100 శాతము ఉత్తీర్ణత, బాలికలకు హాస్టల్ సదుపాయము, ల్యాబ్స్, లైబ్రరి, ఐఐటి, జేఈఈ, నీట్, కంప్యూటర్‌లో ఉచిత శిక్షణ, ఫ్రీ ఆన్‌లైన్, ప్రత్యేక తరగతులు, ఆటస్థలము తమ ప్రత్యేకతలు అని అన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు చేయూతనందించాలి



కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఇఒ విజయ కుమారి

**మేడ్చల్, మే 13, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలను ప్రజాప్రతినిధులు పట్టించుకుని వాటి బలోపేతానికి చేయూతనందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి అన్నారు. విద్యా వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ బడులు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం అనే అంశంపై ఎల్లంపేట మున్సిపల్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఇఒ మాట్లాడుతూ ..ప్రజా ప్రతినిధులు పాఠశాలలను పట్టించుకుని మౌలిక సదుపాయాల కల్పనలో సమాజాన్ని భాగస్వామ్యం చేయాలన్నారు. సమాజం ఒక మంచి పాఠశాలను తయారు చేస్తే పాఠశాల ఒక మంచి సమాజాన్ని ఇస్తుందని చెప్పారు. అనంతరం ఎల్లంపేట మున్సిపల్ చైర్మన్ శ్రీదేవి మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన అనివార్యమని, ప్రభుత్వం పాఠశాలలను అభ్యున్నతికి తగిన నిధులు కేటాయించి, వాటిని తక్షణమే మంజూరు చేయాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి ఉపాధ్యాయుల కొరతను తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల విద్యాధికారి శంకరయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, ప్రధానోపాధ్యాయులు విజయభాస్కర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ఎం ఆర్ సి సిబ్బంది మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల్లో నైపుణ్యం పెంచే భవిత కేంద్రాలు



భవిత కేంద్రానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు ,అధికారులు

**చౌడపూర్, మే 13, ప్రభాతవార్త :** దివ్యాంగుల విద్యాభివృద్ధికై, ప్రత్యేక అవసరాలు గల పిల్లల జీవితాల్లో వెలుగులు నింపేందుకు భవిత కేంద్రాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు బుధవారం శంఖుస్థాపన చేశారు. భవితకేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చంద్రశేఖర్, మాజీ అధ్యక్షులు అశోక్,, సర్పంచ్ నవీన్, ఉపసర్పంచ్ రాజు దామోదర్ రెడ్డి, సలీం, వివిధ గ్రామాల సర్పంచులు నారాయణ, రామాంజనేయులు, కొత్తపల్లి రఘు, మరికల్ శివకుమార్ మల్కాపూర్ వెంకటయ్య, చక్రపాణి రెడ్డి, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రాము, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.



## పంట మార్పిడితోనే అధిక నికరాదాయం!

**అన్నదాతలకు శాస్త్రవేత్తలు సూచన**

**కొందుర్గు, మే 13, ప్రభాతవార్త:** వ్యవసాయ పొలాల్లో పంట మార్పిడితోనే అధిక నికరదాయం పొందవచ్చునని వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. ప్రజాపాలన ప్రగతిప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారంనాడు మండలపరిధిలోని ముట్పూర్ రైతువేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు డాక్టర్ మల్లారెడ్డి, డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ మల్లయ్యలు రైతులతో నేరుగా మాట్లాడి అధిక దిగుబడి కోసం చేపట్టవలసిన సూచనలను, సలహాలను, వ్యవసాయ నూతన పద్ధతులను వివరించారు. పంటల సాగులో రసాయనిక పురుగు మందులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడితే అధిక దిగుబడి వస్తుందని, అలాగే సేంద్రియ ధాన్యానికి మార్కెట్లో అధిక ధర వస్తుందని తెలిపారు . పచ్చరొట్టె పైర్ల జీవన ఎరువులను వినియోగించుకుని తద్వారా చీడపీడల ఉధృతి తగ్గించుకోవడానికి అవకాశం ఉందన్నారు. దాంతో వాతావరణ కాలుష్యం నివారించగలమన్నారు. వరి పంట సన్నగింజ రకాలైన తెలంగాణ సోనా కేఎన్ఎమ్ 16 38, డబ్ల్యూ జి ఎల్ 962 సాగు చేస్తే చీడ పీడలను తట్టుకుంటాయన్నారు . ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆంజనేయులు, ఉప సర్పంచ్ సరిత, వార్డు సభ్యులు, మండల వ్యవసాయ అధికారి రాజేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు లక్ష్మీ ్రకాంత్, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

## కొండాపూర్ కలాన్‌లో చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ మాధవి

**ధారూర్,మే 13, ప్రభాత వార్త:** ధారూర్ మండల పరిధిలోని కొండాపూర్ కలాన్ గ్రామంలో వేసవితాపాన్ని తీర్చేందుకు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సర్పంచ్ మాధవి బుధవారం ప్రారంభించారు. పెరుగుతున్న ఎండల దృష్ట్యా బాటసారులకు, స్థానిక ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా బిజెపి కోఆర్డినేటర్ వడ్లనందు ముఖ్యఅతిథిగా పాల్గొని, సర్పంచ్ కలిసి ప్రజలకు తాగునీటిని పంపిణీ చేశారు. గ్రామంలో ఇలాంటి సేవాకార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ ప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ పాలన

**ధారూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవం**



**ధారూర్, మే 13, ప్రభాత వార్త:** పేద ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం నిరంతరం కట్టుబడి ఉంటుందని, ప్రతి పేదవాడి సొంతింటి కల సాకారం చేయడమే లక్ష ్యంగా ముందుకు సాగుతున్నామని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు అన్నారు. బుధవారం ధారూర్ మండల కేంద్రంతో పాటు మున్నూరు సోమారం, గడ్డ మీది గంగారం, మోమిన్ కలాన్ గ్రామాల్లో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్లను నాయకులు ఘనంగా ప్రారంభించారు. ఈ గృహ ప్రవేశ కార్యక్రమాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, డీసీసీ వికారాబాద్ జనరల్ కార్యదర్శి బాబా ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు మాన్ సింగ్, మాజీ జెడ్పీటీసీ కుక్కింద రాములన్నలు పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూరుస్తామని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కిరణ్ కుమార్, రాము యాదవ్ తో పాటు పలువురు పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎటిఎం కార్డు మార్చి డబ్బులు డ్రా చేసిన గుర్తు తెలియని వ్యక్తి

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు**

**పరిగి, మే 13, ప్రభాతవార్త :** పరిగి ఎస్బిఐ ఎటిఎంలో డబ్బులు డ్రా చేయడానికి వెళ్లిన గొట్టిముక్కుల గ్రామానికి చెందిన హరినాథ్ అనే రైతు, గుర్తుతెలియని వ్యక్తిని సాయం అడిగారు..అదే సమయంలో హరినాథ్ దృష్టి మరల్చి నిందితుడు మరో కార్డును హరినాథ్‌కు ఇచ్చి, డబ్బులు రావట్లేదని రైతును నమ్మించి, అనుమానం రాకుండా బయటికి వెల్లి పరార్ అయ్యాడు. మరునాడు డబ్బులు డ్రా చేయడానికి బ్యాంకుకు వెళ్లిన హరినాథ్‌కు అసలు విషయం తెలిసింది. అకౌంట్‌లో డెబ్బై వేల రూపాయలు ఎటిఎం ద్వారా డ్రా అయినట్టు సిబ్బంది తెలపడంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు. నిందితుడి ఆచూకి కోసం పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

## గిరిజన తండాలకు ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రం

**కడ్తాల్, మే 13, ప్రభాతవార్త :** మారుమూల గిరిజన తండాలకు స్వచ్ఛమైన ఉచితంగా త్రాగునీటి శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి చేయడం జరుగుతుందని టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం గానుగుమర్ల తండాలో రూ.1,50,000/(ఒక లక్షా యాభై వేలతో) ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రం(మినరల్ వాటర్ ప్లాంట్) ఏర్పాటు చేశారు. ఈ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘువేందర్ రెడ్డి మాట్లాడుతూ మారుమూల గిరిజన తండాల ప్రజల అవసరాలను గుర్తిస్తూ వారి అభివృద్ధికి నిరంతరం తోడ్పాటును అందించడం జరుగుతుందని తెలిపారు.

తండాల్లో అభివృద్ధి ఇంకా పూర్తిస్థాయిలో చేయాల్సిన అవసరం ఉంది ,ముఖ్యంగా ఆరోగ్యకరమైన జీవనానికి స్వచ్ఛమైన తాగునీరు ఎంతో అవసరం, కలుషిత నీటి వల్ల గ్రామీణ ప్రాంతాల్లో అనేక వ్యాధులు వస్తున్నాయి, అలాంటి సమస్యలు తగ్గించాలనే ఉద్దేశంతో ఐక్యత ఫౌండేషన్ ద్వారా తండాలు, గ్రామాల్లో ఉచిత త్రాగునీటి శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నాం అని తెలిపారు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేస్తున్న సేవలను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ జర్పుల దశరథ్ నాయక్, సర్పంచ్ బాణావత్ సేవ్యా, ఉప సర్పంచ్ జర్పుల లక్పతి నాయక్, వార్డు సభ్యులు శ్రీను, రాజు, గోపి, రాజు, నాగార్జున, లక్ష్మణ్, మాజీ ఉప సర్పంచ్ లు గోప్య నాయక్, పాండు నాయక్, సీనియర్ నాయకులు చంద్రు, బద్యా, హిమ్లా, హర్యా, పంతు, రూప్సింగ్, హరిలాల్, గణేష్, బాను, జయేంద్ర, వినోద్, మహేష్, జగన్, రాహుల్ పాల్గొన్నారు.



త్రాగు నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి

## సహస్రకు సర్టిఫికెట్ అందజేసిన జిల్లా విద్యాధికారి రేణుకాదేవి



పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన సహస్రకు సర్టిఫికెట్ అందజేసిన జిల్లా విద్యాధికారి రేణుకాదేవి,

**కోట్‌పల్లి, మే 13, ప్రభాతవార్త:** కోట్‌పల్లి కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని సహస్ర పదవ తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో టాప్ ర్యాంకు 558, మార్కులు సాధించిన ఈ సందర్భంగా బుధవారంనాడు వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విద్యావారోత్సవాలలో కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రేణుకాదేవి మండల విద్యాధికారి చంద్రప్ప చేతులమీదుగా ఆమెను ఘనంగా శాలువాతో సత్కరించి సర్టిఫికెట్ అందజేసి అభినందనలు తెలియజేశారు .ఈసందర్భంగా వారు మాట్లాడుతూ. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి చంద్రప్ప, విద్యార్థిని తల్లిదండ్రులు, ఇతర విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య

**-మౌలిక వసతుల కల్పనకు విద్యాశాఖ కృషి**

**-పరిగిలో విద్యావారోత్సవాలు**

**పరిగి, మే 13 ,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా విద్యా వారోత్సవాలను పరిగి పట్టణం బిఎడ్ కళాశాలలో బుధవారం నిర్వహించారు..విద్యా వారోత్సవాలలో భాగంగా సర్పంచులు, కౌన్సిలర్లకు అవగాహన కల్పించారు. రాష్ట్ర విద్యా శాఖ నుంచి పరిగి నియోజకవర్గానికి అందించిన బడ్జెట్ వివరాలను, కల్పించిన వసతులు గురించి అధికారులు సర్పంచులకు వివరించారు. ప్రభుత్వ బడులలో విద్యాభివృద్ధికొరకు ప్రభుత్వం చేపట్టిన పథకాలు , పాఠశాలల అభివృద్ధి పనుల వివరాలను తెలియజేశారు..ప్రభుత్వ బడులలోనే నాణ్యమైన విద్య అందిస్తున్నామని, మోలిక వసతులు కల్పిస్తూ ప్రభుత్వం విద్యావ్యవస్థను పటిష్టం చేసేదిశగా కృషి చేస్తుందన్నారు..పదవతరగతి ఫలితాలలో మండలాల వారిగా మొదటి, రెండు స్థానాలలో ఎక్కువ మార్కులు సాదించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ జయసుధ, పరిగి ఎంపిడిఓ హరిప్రియ, పరిగి మండల విద్యాధికారి అంజయ్య, పరిగి మున్సినల్ చైర్ పర్సన్ రజితవెంకటేష్ ,పూడూర్ ఎంఈఓ సాయిరెడ్డి, దోమ ఎంఈఓ వెంకట్, కుల్కచర్ల ఎంఈఓ హబీబ్ అహ్మద్ ,చౌడపూర్ ఎంఈఓ రాంచందర్ ,కౌన్సిలర్లు ,సర్పంచులు పాల్గొన్నారు.



విద్యా వారోత్సవాల్లో పాల్గొన్న అధికారులు,సర్పంచ్‌లు,కౌన్సిలర్లు

## టిఆర్ఎస్ అధినేత్రి కవితపై నిప్పులు చెరిగిన "రాజా వరప్రసాద్"

**షాద్‌నగర్, మే 13, ప్రభాతవార్త :** మైనర్ బాలికను ఫామ్ హౌస్ కు తీసుకెళ్లి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ తీవ్రమైన లైంగిక దాడి చేశాడని సాక్షాత్తు బాధితురాలు ఆమె తల్లి ఆరోపిస్తుంటే.. సంఘటన వెలుగు చూసిన ఐదు రోజుల తర్వాత బయటికి వచ్చి కొత్తగా రాజకీయ డ్రామాలు చేస్తూ, మైనర్ బాలిక కుటుంబానికి అండగా నిలిచిన బిఆర్ఎస్ పార్టీనే కుట్రబుద్ధితో టార్గెట్ చేసి విమర్శలు చేయడం నీ నీచమైన రాజకీయానికి నిదర్శనమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బిఆర్ఎస్ సీనియర్ నేత, తెలంగాణ మాజీ కార్పొరేషన్ చైర్మన్ రాజా వరప్రసాద్ నిప్పులు చెరిగారు. బుధవారం విడుదల చేసిన మీడియా ప్రకటనలో టిఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత పై ఘాటైన పదజాలాలు ప్రయోగించారు. టిఆర్ఎస్ పార్టీ పేరుతో రాజకీయాల్లోకి కొత్తగా అడుగుపెట్టి తన రాజకీయ స్వార్థం కోసం న్యాయంగా పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీపై విమర్శలు చేయడం అత్యంత నీచమైన చర్యగా ఆయన అభివర్ణించారు. కవిత మాట్లాడుతున్న మాటలను బట్టి చూస్తే బిఆర్ఎస్ పార్టీని టార్గెట్ చేయాలనే ఉద్దేశంతో విమర్శలు గుప్పిస్తున్నారని దీనివల్ల ఆమె ఎవరికి కొమ్ము కాస్తుందో అర్థమయిపోతుందని విమర్శించారు. తెలంగాణకు అమ్మలా అక్కలా ఉంటానని చెప్పిన కవిత ఇప్పుడు మైనర్ బాలికకు అన్యాయం





జరిగిందంటే దానిపై మైనరో కాదు మేజరో అంటూ సన్నాయి నొక్కులు నొక్కడం సరికాదన్నారు. అమ్మాయి మైనర్ కాకపోతే మేజర్ అయితే ఆమెకు అన్యాయం జరగాలని కవిత కోరుకుంటున్నారా ప్రశ్నించారు. మహిళ అయితే ఫామ్ హౌస్ లోకి తీసుకెళ్లి మత్తు పదార్థాలు తాగించి లైంగిక వేధింపులకు గురి చేయవచ్చా..? కవిత ఇదే కోరుకుంటున్నారా..? అని పత్రికా ముఖంగా నిలదీశారు. కవిత నీచ రాజకీయాలు ఎవరికి ఉపయోగం లేవని పేర్కొన్నారు.

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రికి చట్టాలు వర్తించవా అదే ఎవడో సామాన్యుడు ఈ దుర్మార్గం చేసి ఉంటే ఇలాగే కవిత సన్నాయి నొక్కులు నొక్కేవారా అని నిలదీశారు.

## అండర్ పాస్ సర్వీస్ రోడ్డు బస్టాండ్ నిర్మించాలి

**చేవెళ్ల, మే 13, ప్రభాతవార్త:** పల్లె ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని అండర్ పాస్ సర్వీస్ రోడ్డుతో పాటు బస్టాండ్ నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరారు. ఈ సందర్భంగా చేవెళ్ల ఎంపీని కలిసి బుధవారం సమస్యలను వివరించారు. అప్పా జంక్షన్‌మన్నెగూడ నేషనల్ హైవే 163 పనులు కొనసాగుతున్న నేపథ్యంలో చేవెళ్ల మండలం ఖానాపూర్ గేట్ ఇంద్రరెడ్డినగర్ నాంచేరి ఖానాపూర్ ఘనపూర్ దేవరపల్లి మరియు ఆలూరు గ్రామాలు మరియు చుట్టూ ప్రక్కల గ్రామాల రైతులు కూలీలు ప్రయాణికులు మరియు ప్రజలు ఎదుర్కొంటున్న అండర్ పాస్ మరియు సర్వీస్ రోడ్డు బస్ షెల్టర్ సమస్యలు గురించి చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి . నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావుతో మాట్లాడి ప్రత్యామ్నాయ పరిష్కారాలను చూపాల్సిందిగా కోరారు. యొక్క కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె ఎస్ రత్నం గోటూరి జై శంకర్ గౌడ్ ఖానాపురం సర్పంచ్ సింధూర వెంకటేష్ మరియు నాన్చేరి ఉపసర్పంచ్ పూర్ణచందర్ ఆలూరి కె కృష్ణ, మోహన్ చవాన్, జె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల ఎంపీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం